


కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 273 | శుక్రవారం 31- అక్టోబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# ఆ నలుగురు మంత్రులు ఔట్..

## 'లోకల్' ఫైట్ తర్వాతే కేబినెట్ ప్రక్షాళన!

- మంత్రులకు అగ్నిపరీక్ష
- పనితీరు సున్నా.. అవినీతి ఆరోపణలతో నలుగురికి ఔట్ సిగ్నల్
- రెండు బీసీ, రెండు ఓసీ మంత్రులపై వేట అనుమానం
- అజారుద్దీన్ ఎంట్రీ తర్వాత కేబినెట్ రెడీ ఫర్ షేకప్
- ఒకే కుటుంబంలో ఒకే మంత్రి - కొత్త రూల్ అమలు
- పక్కన పడే మంత్రులకు ఏఐసీసీ పోస్టుల ఆఫర్?
- వివాదాలకు దూరంగా ఉండాలన్న హైకమాండ్ హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** లోకల్ బాడీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. పనితీరు సరిగా లేని మంత్రులను పక్కన పెట్టి, వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవాలని ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడంతో ఇంకా రెండు స్థానాలు ఖాళీగా ఉంటాయి. అప్పుడే ఆ స్థానాలను కూడా భర్తీ చేయాలని హైకమాండ్ యోచిస్తున్నది. అలా కాకుండా రెండు స్థానాల కోసం మళ్లీ విస్తరణ వల్ల సామాజిక సమీకరణాల కూర్పు కష్టంగా ఉంటుంది. అందుకనే ప్రక్షాళన చేసే సమయంలోనే అన్ని వర్గాలకు ప్రయారిటీ ఇవ్వొచ్చని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నట్లు తెలిసింది.

పనితీరు ఆధారంగా పదవులు

ప్రస్తుత మంత్రుల భవిష్యత్ లోకల్ బాడీ ఎన్నికల తర్వాత తేలనుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్‌రెడ్డితో కలిపి 12 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అందులో పనితీరు సరిగా లేని మంత్రులను లోకల్ బాడీ ఎన్నికల తర్వాత పక్కన పెడతారని ప్రచారం ఉంది. ఎందుకంటే కొంత మంది మంత్రులు తమకు కేటాయించిన శాఖల్లో ఆశించిన స్థాయిలో పనిచేయలేదని విమర్శలు ఉన్నాయి. కొందరిపై అవినీతి ఆరోపణలు తీవ్ర స్థాయిలో వచ్చాయి. అలాగే సదరు మంత్రుల అనుచరులు, బంధువుల ఆగడాలు గీత దాటాయని విమర్శలు ఉన్నాయి. వీటికి తోడు త్వరలో జరగనున్న లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు మంత్రుల రాజకీయ భవిష్యత్‌కు అగ్నిపరీక్షగా మారనున్నాయి. మంత్రుల సొంత జిల్లాల్లో జిల్లా పరిషత్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులు కాంగ్రెస్ ఖాతాలోకి రాకపోతే సదరు మంత్రులపై వేటు పడటం ఖాయం అనే టాక్ ఉంది.

ఇద్దరు బీసీ, ఇద్దరు ఓసీ మంత్రులకు షాక్!

కేబినెట్ ప్రక్షాళన సమయంలో ఇద్దరు బీసీ వర్గానికి చెందిన మంత్రులు, ఇద్దరు ఓసీ వర్గానికి చెందిన మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతున్నది.



## సముద్ర తీరంలో బంగారు రేణువుల కోసం ఎగబడిన జనం



## గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు..

ప్రభుత్వానికి కవిత సూటి ప్రశ్న



## 7న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సమావేశం..

చర్చకు వచ్చే కీలక అంశాలివే!




## సీఎం రేవంత్ కోడ్ ఉల్లంఘించారు

ఈసీకి బీజేపీ ఫిర్యాదు



## మరో ఆరు స్కైవాక్ లపై దృష్టి పెట్టిన ప్రభుత్వం



## ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు వెంటనే విడుదల

- 2022 నుంచి నేటి వరకు మొత్తం బకాయిలు క్లియర్ చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



## డిఆర్ఎఫ్, పి ఆర్ నిధులు వాడుకోండి..

### కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించడంతో జన జీవనం అస్తవ్యస్తం గా మారిపోయింది. తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు SDRF, PR 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో RATIFY చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు.

## బతికున్న భర్తకు ఫేక్ డెత్ సర్టిఫికెట్..

### ఎల్ఐసి నుంచి రూ. 10 లక్షల కొట్టేసిన దంపతులు..!



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** జీవిత బీమా సొమ్మును అక్రమంగా కాజేయడానికి ఓ భార్య తన భర్త బతికి ఉండగానే.. అధికారుల కళ్లు గప్పి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించిన విస్మయకరమైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాకలో వెలుగు చూసింది. ఈ మోసానికి పాల్పడిన దంపతులతో సహా నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ మోసం వివరాలను వెల్లడించారు.

బూర్గంపాడు మండలం సారపాక భాస్కర్ నగర్‌కు చెందిన భూక్యా శ్రీరాములు అనే వ్యక్తి చనిపోయినట్లుగా.. నిందితులు ఒక నకిలీ మరణ ధ్రువపత్రాన్ని రూపొందించారు. ఆ పత్రాన్ని ఉపయోగించి, మోసపూరితంగా భద్రాచలం శాఖలోని ఎల్ఐసీ కార్యాలయం నుంచి బీమా సొమ్ము కింద రూ. 10 లక్షలు అక్రమంగా డ్రా చేశారు. ఈ మొత్తాన్ని నిందితులంతా వాటాలుగా పంచుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో కుట్రకు పాల్పడిన శ్రీరాములు భార్య భూక్యా రాధ.. బతికి ఉండి కూడా చనిపోయినట్లు నటించిన భర్త భూక్యా శ్రీరాములు, అలాగే ఈ మోసానికి సహకరించిన భూక్యా లక్ష్మా, షేక్ యాకూబ్ పాషాలను భద్రాచలం పట్టణ సీఐ ఎం.నాగరాజు ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు.

## లూవ్రా మ్యూజియంలో ఆభరణాల చోరీ..

ఐదుగురు అనుమానితులు అరెస్ట్



## హైదరాబాద్‌లో యువతిపై దారుణం..

### గోర్లు పీకేసి అత్యాచారం



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రేమించిన యువతిపై దారుణంగా దాడి చేసి.. గోర్లు పీకేసి ప్రియుడు అత్యాచారం చేశాడు. ఈ ఘోర సంఘటన హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడలో చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటకు చెందిన అంకి భానుప్రకాష్ (23) అనే ఐటీ ఉద్యోగి, సోమాజిగూడ ప్రాంతానికి చెందిన యువతితో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పరుచుకున్నాడు. కాలక్రమంలో స్నేహం ప్రేమగా మారి, వివాహం చేసుకునే వరకు వెళ్లింది. అతను యువతిని పెళ్లి చేసుకుంటానని అనేకసార్లు హామీ ఇచ్చాడు. కానీ కొద్ది రోజుల తర్వాత వ్యక్తిగత విభేదాలు తలెత్తడంతో ఇద్దరి మధ్య తగాదాలు మొదలయ్యాయి.

## బెంగళూరులో దారుణం..

### సైడ్ మిర్రర్‌ను తాకాడని బైకర్‌ను వెంటాడి చంపిన దంపతులు



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** రోడ్డుపై వెళ్తున్న ఓ బైక్ తమ కారు మిర్రర్‌ను తాకిందనే కోపంతో కారుతో వెంటాడి మరి బైకర్ ను దారుణంగా దంపతులు హత్య చేశారు. ఈ దారుణమైన సంఘటన కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 25న అర్ధరాత్రి సమయంలో పుట్టనహెళి శ్రీరామ లేఅవుట్ ప్రాంతంలో బైక్‌పై ప్రయాణిస్తున్న దర్శన్, వరుణ్ అనే ఇద్దరు యువకులు అనుకోకుండా పక్కగా వెళ్తున్న కారు సైడ్ మిర్రర్‌ను తాకారు. ఈ చిన్న సంఘటన పెద్ద గొడవకు దారితీసింది. దీంతో కారులో ఉన్న దంపతులు దర్శన్‌తో వాగ్వాదానికి దిగారు. వివాదం అక్కడితో ముగియకపోవడంతో దంపతులు కోపంతో బైకర్ ను కారుతో వెంబడించారు.

## శబరిమల అయ్యప్ప దర్శనం..

### నవంబర్ 1 నుంచి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభం



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్నది. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగియనున్నది. అయితే దీని కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు చెప్పింది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు.

# ఆ నలుగురు మంత్రులు ఔట్..
## 'లోకల్' ఫైట్ తర్వాతే కేబినెట్ ప్రక్షాళన!


మొదటి పేజీ తరువాయి

అయితే అదే సామాజిక వర్గం నుంచి మళ్లీ కేబినెట్‌లోకి తీసుకుంటారని తెలుస్తున్నది. లేకపోతే ఆయా వర్గాల నుంచి విమర్శలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన అధిష్టానం మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేస్తోన్న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు 'ప్రక్షాళన వరకు ఓపిక పట్టండి. అప్పటివరకు వివాదాల జోలికి వెళ్లొద్దు' అని సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తున్నది. ప్రక్షాళన సమయంలో ఒకే ఫ్యామిలీకి ఒకే మంత్రి పదవి అనే కండిషన్ పెట్టి, ఆశావహులను మంత్రివర్గంలోకి తీసుకుంటారు. మంత్రి వర్గం నుంచి బయటికి వచ్చిన వారికి ఏఐసీసీ పదవులు ఇస్తారనే ప్రచారం జరుగుతున్నది. అయితే ప్రక్షాళన సమయంలో మంత్రి పదవి ఇవ్వాలని పార్టీలో కీలక బాధ్యతలు చూస్తోన్న ఓ నేత లాబీయింగ్ చేస్తున్నట్లు ప్రచారం ఉంది.

నిరీక్షణలో ఆశావహులు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తమకు మంత్రి పదవులు వస్తాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు ఆశపడ్డారు. కానీ సామాజిక, జిల్లాల సమీకరణాల నేపథ్యంలో వారికి అవకాశం రాలేదు. దీంతో హైకమాండ్ తమకు అన్యాయం చేసిందని వారు తమ సన్నిహితుల వద్ద వాపోతుంటారు. రాజగోపాల్‌రెడ్డి మాత్రం తన అసంతృప్తిని బహిరంగంగానే అనేకసార్లు బయటపెట్టారు. కాగా వీరిలో కొందరిని కేబినెట్ ప్రక్షాళన సమయంలో మంత్రులుగా చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. అసెంబ్లీ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సినీనటి విజయశాంతి సైతం మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. అలాగే ఎస్టీ వర్గం నుంచి తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ లాబీయింగ్ చేస్తున్నారు.

# బెంగళూరు దారుణం..
## సైడ్ మిర్రర్‌ను తాకాడని బైకర్‌ను వెంటాడి చంపిన దంపతులు



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** రోడ్డుపై వెళ్తున్న ఓ బైక్ తమ కారు మిర్రర్‌ను తాకిందనే కోపంతో కారుతో వెంటాడి మరి బైకర్ ను దారుణంగా దంపతులు హత్య చేశారు. ఈ దారుణమైన సంఘటన కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈ నెల 25న అర్ధరాత్రి సమయంలో పుట్టనహెళి శ్రీరామ లేఅవుట్ ప్రాంతంలో బైక్‌పై ప్రయాణిస్తున్న దర్శన్, వరుణ్ అనే ఇద్దరు యువకులు అనుకోకుండా పక్కగా వెళ్తున్న కారు సైడ్ మిర్రర్‌ను తాకారు. ఈ చిన్న సంఘటన పెద్ద గొడవకు దారితీసింది. దీంతో కారులో ఉన్న దంపతులు దర్శన్‌తో వాగ్వాదానికి దిగారు. వివాదం అక్కడితో ముగియకపోవడంతో దంపతులు కోపంతో బైకర్ ను కారుతో వెంబడించారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం వరకు వెంటాడి, చివరికి బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టి పరారయ్యారు. అతి వేగంతో బైక్ ను ఢీకొట్టడంతో దర్శన్ బైక్ చాలా దూరం ఎగిరి పడింది. గాయాల తీవ్రతతో దర్శన్ అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఇది గమనించిన స్థానికులు తీవ్ర గాయాలపాలైన దర్శన్, వరుణ్‌లను తక్షణమే ఆస్పత్రికి తరలించగా, వైద్యులు దర్శన్‌ను మృతిచెందినట్లు ప్రకటించారు. వరుణ్ పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, నిందిత దంపతుల కోసం గాలిస్తున్నారు. చిన్న రోడ్డు వివాదం ఇలా దారుణానికి దారితీసిన ఈ సంఘటనపై నగరవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# డిఆర్ఎఫ్, పి ఆర్ నిధులు వాడుకోండి..
## కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు


మొదటి పేజీ తరువాయి



ఈ భీకర తుపాను కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుపాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకొని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని డిప్యూటీ సీఎం వివరించారు.

తుఫాను నేపథ్యంలో రెండు డిస్కాంల పరిధిలో 11. 33/11 కెవి సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. అలాగే మిగిలిన వాటిని కూడా కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని భట్టి వివరించారు. 101. 33 కెవి లైన్లు దెబ్బతినగా అందులో 96 లైన్లను ఇప్పటికే పునరుద్ధరించారని.. ఈరోజు మిగిలిన 5 లైన్లను పునరుద్ధరిస్తారని తెలిపారు. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా ఇప్పటికే 227 లైన్లను పునరుద్ధరించారని వివరించారు. DTR(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్)లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారని, మరో 122 ట్రాన్స్ఫార్మర్లను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం వివరించారు. 638 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 304 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారని, మరో 334 స్తంభాలను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

# హైదరాబాద్‌లో యువతిపై దారుణం..
## గోర్లు పీకేసి అత్యాచారం



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రేమించిన యువతిపై దారుణంగా దాడి చేసి.. గోర్లు పీకేసి ప్రియుడు అత్యాచారం చేశాడు. ఈ ఘోర సంఘటన హైదరాబాద్ నగరంలోని సోమాజిగూడలో చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటకు చెందిన అంకి భానుప్రకాష్ (23) అనే ఐటీ ఉద్యోగి, సోమాజిగూడ ప్రాంతానికి చెందిన యువతితో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పరుచుకున్నాడు. కాలక్రమంలో స్నేహం ప్రేమగా మారి, వివాహం చేసుకునే వరకు వెళ్లింది. అతను యువతిని పెళ్లి చేసుకుంటానని అనేకసార్లు హామీ ఇచ్చాడు. కానీ కొద్ది రోజుల తర్వాత వ్యక్తిగత విభేదాలు తలెత్తడంతో ఇద్దరి మధ్య తగాదాలు మొదలయ్యాయి. ఇటీవల భానుప్రకాష్ యువతి నివాసానికి వెళ్లి వాగ్వాదం జరగగా, ఆగ్రహానికి లోనైన అతడు ఆమెను నిర్బంధించి దాడికి పాల్పడ్డాడు. గోర్లు పీకేసి, కత్తెరతో దాడి చేసి.. అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం కూడా యువతిని తీవ్ర హింసకు గురి చేశాడు. దీంతో బాధితురాలు తీవ్రంగా గాయపడగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా పోలీసులను సంప్రదించింది. ఫిర్యాదు అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రేమ పేరుతో యువతిపై దాడులు పెరుగుతున్న తరుణంలో ఇలాంటి సంఘటనలు మహిళల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సీఎం రేవంత్ కోడ్ ఉల్లంఘించారు

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. మర్రి శషిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికుల ను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.


# మరో ఆరు స్కై వాక్ లపై దృష్టి పెట్టిన ప్రభుత్వం

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** రోజు రోజుకు రోడ్లపై వాహనాల సంఖ్య పెరిగిపోతుంది. దీంతో పాదాచారులు రోడ్డు దాటేందుకు కష్ట పడాల్సి వస్తుంది. ఒక్కోసారి రోడ్డు దాటే టైంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వీటితోపాటు నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్, జంక్షన్ల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్కైవాక్ నిర్మాణాలపై దృష్టి పెట్టింది. గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో జనసంచారం ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా వాహనాలు నడుపుతుంటారు. దీంతో హైదరాబాద్ మహానగరంలో పాదచారుల కోసం మరో ఆరు స్కైవాక్స్ నిర్మించాలని హెచ్ఎండీఏ కసరత్తు చేస్తున్నది. ఇప్పటి వరకు నగరంలో 23 ప్రాంతాల్లో స్కైవాక్స్ అవసరమని హెచ్ఎండీఏ గుర్తించింది. అందులో ఇప్పటికే ఉప్పల్ జంక్షన్ లో ఈ స్కైవాక్ నిర్మాణం పూర్తయింది. ఈ స్కైవాక్ ల నిర్మాణం పూర్తయితే.. పాదాచారులు ప్రశాంతంగా వారి గమ్య స్థానాలకు వెళ్లేందుకు సులభంగా ఉంటుంది. ఇప్పటికే ఉప్పల్ లో స్కైవాక్ ఏర్పాటు చేయగా.. దానిని ఉపయోగించి పాదాచారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి ప్రాంతాలకు వెళుతున్నారు. అఫ్జల్‌గంజ్, మదీన, లక్డీకాపూల్ పెట్రోల్‌బంక్, బీహెచ్ఈఎల్, జేఎన్‌టీయూ, మియాపూర్ టీ జంక్షన్లలో స్కైవాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రభుత్వం హెచ్ఎండీఏకు ఆదేశాలిచ్చింది. కూకట్ పల్లి జేఎన్‌టీయూ జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ తోపాటు పాదచారుల రద్దీ కూడా విపరీతంగా పెరిగిపోయింది. రోడ్డు దాటాలంటే పాదచారులకు గగనంగా మారింది. ట్రాఫిక్ జామ్ కావడానికి పాదచారుల రాకపోకలు కారణంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ తరహాలో భారీ స్కైవాక్ నిర్మించాలని హెచ్ఎండీఏ ప్రణాళిక సిద్ధం చేసింది. సికింద్రాబాద్‌లో కూడా రైల్వేస్టేషన్‌కు, మెట్రో స్టేషన్లకు, బస్టాండ్‌లకు అనుసంధానంగా స్కైవాక్ నిర్మాణానికి హెచ్ఎండీఏ కసరత్తు చేస్తున్నది. దీనికి సంబంధించిన డిజైన్ కూడా తయారు చేశారు. ప్రస్తుతం మెహిదీపట్నంలో స్కైవాక్ నిర్మాణ పనులు ఫాస్ట్ గా జరుగుతున్నాయి. అయితే కూకట్ పల్లిలో నిర్మించే ఈ స్కైవాక్ జేఎన్‌టీయూ జంక్షన్, మెట్రో స్టేషన్, బస్‌స్టేషన్, లూలూ మాల్ వంటి ప్రాంతాలను కలుపుతుంది. అయితే జేఎన్‌టీయూ క్యాంపస్ కేంద్రం నుంచి మెట్రోస్టేషన్, లూలూమాల్, ప్రగతినగర్, నిజాంపేట్ మార్గాల్లో వెళ్లే పాదచారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. స్కైవాక్స్ తో జేఎన్టీయూ క్యాంపస్ విశ్రాంతి జంక్షన్ మారనుందని అధికారులు చెబుతున్నారు.

# ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు వెంటనే విడుదల

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీ స్కాలర్షిప్ బకాయిలు 303 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. 2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించారు. నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపింది. ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారు. గత ప్రభుత్వ కాలం నుంచి ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఓవైపు ఓవర్సీస్ స్కాలర్షిప్ అందక మరోవైపు అమెరికా, యూకే వంటి దేశంలో కొత్త కొత్త ఆంక్షలతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమైంది. ఆయా దేశాల్లో గతంలో మాదిరిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ రోజురోజుకు ఆర్థిక భారం పెరిగిపోతుంది. మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగుతుంది. ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమస్యను ప్రాధాన్యత అంశంగా భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో డిప్యూటీ సీఎం ఆదేశాలతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి విద్యార్థి సుమారు 20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో తమ బిడ్డలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, తమ ఇబ్బందులు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి రాష్ట్రానికి, దేశానికి తిరిగి అర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని ఆశాభావంతో ఉన్నట్టు ఓవర్సీస్ విద్యార్థులు తెలిపారు.

# లూవ్రా మ్యూజియంలో ఆభరణాల చోరీ..
## ఐదుగురు అనుమానితులు అరెస్ట్



**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్ట్ మ్యూజియం లూవ్రా లో భారీ చోరీ జరిగిన విషయం తెలిసిందే. మ్యూజియంలోని అపోలో గ్యాలరీ నుంచి దాదాపు 102 మిలియన్ డాలర్ల విలువైన ఆభరణాలను దొంగలు అపహరించారు. ఈ కేసులో తాజాగా ఐదుగురు అనుమానితుల్ని పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఫ్రెంచ్ మీడియా నివేదించింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అనుమానితుల్ని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. విచారణలో ఈ దోపిడీలో తమ ప్రమేయం ఉందని నిందితులు అంగీకరించినట్లు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బెకువా తెలిపారు.

మ్యూజియంలో అరుదైన ఆభరణాల చోరీ

ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ప్రసిద్ధి చెందిన లూవ్రా మ్యూజియంలో ఈనెల 19న భారీ చోరీ జరిగింది. మోనాలిసా లాంటి ప్రసిద్ధి చెందిన చారిత్రక కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంలో నెపోలియన్ కాలం నాటి ఆభరణాలను అపహరించారు. స్కూటర్‌పై వచ్చిన చోరులు మోటారు రంపాలను చేతబట్టి నిర్మాణంలో ఉన్న సీన్ ఫేసింగ్ ముఖ ద్వారం ద్వారా ప్రవేశించి అపోలో గ్యాలరీలోని గదిలోకి చేరడానికి హైడ్రాలిక్ లిఫ్ట్‌ను ఉపయోగించారు. అనంతరం అమూల్యమైన ఆభరణాలను అపహరించారని ఫ్రాన్స్ మంత్రి లారెంట్ నూనెజ్ పేర్కొన్నారు. ఇది అతి పెద్ద చోరీగా అభివర్ణించారు. చోరీ సమయంలో అపోలో గ్యాలరీలో ఫ్రెంచ్ క్రౌన్ జ్యువెల్స్ ప్రదర్శన జరుగుతుందని వివరించారు. ఈ చోరీ అంతా ఏడు నిమిషాల్లో ముగిసిందన్నారు. నెపోలియన్, సామ్రాజ్ఞిల ఆభరణాల సేకరణ నుంచి తొమ్మిది ఆభరణాలను దొంగలు దోచుకున్నారని తెలిపారు

# సముద్ర తీరంలో బంగారు రేణువులు కోసం ఎగబడిన జనం

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** కాకినాడ జిల్లా ఉప్పాడ సముద్ర తీరంలో బంగారు రేణువులు కోసం ఎగబడ్డారు. తుఫాన్ల సమయంలో అలలు భారీగా ఎగసి పడి.. ఇసుకతోపాటు బంగారం రేణువులు కొట్టుకొస్తాయని.. స్థానికులు అక్కడికి చేరుకున్నారు. సాధారణంగా చేపల కోసం మాత్రమే వేట కొనసాగించే మత్స్య కారులు ప్రస్తుతం%ొ% బంగారం కోసం వేటను ప్రారంభించారు. దీంతో ఉప్పాడ తీరానికి జనాలు క్యూ కడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 'మొంథా' తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. ముఖ్యంగా ఏపీపై ప్రభావం చూపింది. తుఫాన్ ప్రభావంతో అన్ని జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసాయి. దీంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. వరద నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సముద్ర తీరంలో అలలు ఎగిసి పడుతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తీరం దాటడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తుఫాన్ వచ్చిందంటే కాకినాడ జిల్లా ఉప్పాడ మత్స్యకారులంతా కలిసి సముద్ర తీరానికి చేరుకుంటారు. బంగారు రేణువులు దొరుకుతాయనే ఉద్దేశ్యంతో అక్కడే వేట కొనసాగిస్తారు. తుఫాన్ల సమయంలో అలలు భారీగా ఎగసి పడి.. ఇసుకతోపాటు బంగారం రేణువులు కొట్టుకొస్తాయని స్థానికుల నమ్మకం. ఉప్పాడ సముద్ర తీరానికి క్యూ కట్టిన స్థానికులు. ఇసుకలోని మిణుకు మిణుకుమని మెరిసే బంగారు రంగు రేణువులను సేకరిస్తున్నారు. కొందరికి బంగారం రేణువులు దొరకడంతో సంబరపడిపోతున్నారు.

# గోదావరి జలాల ఎత్తిపోతలపై మౌనమెందుకు..
## ప్రభుత్వానికి కవిత సూటి ప్రశ్న

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలోని మల్లన్న సాగర్ కు గోదావరి జలాల ఎత్తిపోతలపై రగడ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే జాగృతి జనం బాట యాత్రలో ఉన్న తెలంగాణ జగృతి వ్యవస్థాపకురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేవారు. మల్లన్న సాగర్‌కు గోదావరి జలాల ఎత్తిపోతలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న వరద జలాలను మిడ్ మానేరు, లోయర్ మానేరు గేట్లు ఎత్తి వేల టీఎంసీల నీటిని నదిలోకి నీరు వదులుతున్నారని ఆరోపించారు.

తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌ను నింపుకునే అవకాశం ఉన్నా సర్కార్ ఆ ప్రయత్నం చేయడం లేదన్నారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి, రంగనాయక సాగర్ మీదుగా ఎత్తిపోతలపై మౌనముద్రలో రేవంత్‌రెడ్డి ఉన్నారని సెటైర్లు వేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తక్కువ ఖర్చుతో మల్లన్న సాగర్‌కు నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఇప్పుడు తప్పితే తర్వాత రోజుల్లో ఎక్కువ ఖర్చుతో ఎల్లంపల్లి నుంచి నీటిని మిడ్ మానేరుకు, అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు ఎత్తిపోయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా నడుచుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. అసంబద్ధ నిర్ణయాలతో ప్రజలపై పెనుభారం పడుతోందని కవిత ఆక్షేపించారు.

# 7న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సమావేశం..
## చర్చకు వచ్చే కీలక అంశాలివే!

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** పోలవరం ప్రాజెక్టు అథారిటీ 17వ సమావేశం నవంబర్ 7 ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) కాన్ఫరెన్స్ హాల్‌లో PPA చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆధికారి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల నీటిపారుదల శాఖల అధికారులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కూడా హాజరుకానున్నారు. ఈ మేరకు భేటీకి సంబంధించి అజెండాను పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం.రఘురాం ఉత్తర్వులు జారీ చేశారు. సమావేశంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు పురోగతి, 2025–26 వర్కింగ్ సీజన్ యాక్షన్ ప్లాన్‌పై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ (WRD) అధికారులు ప్రస్తుత సీజన్‌లో చేపట్టే కార్యక్రమాల టైమ్‌లైన్స్ వారీగా వివరించనున్నారు.

లెఫ్ట్ మెయిన్ కెనాల్ సంబంధిత ప్యాకేజీలు పురోగతి, తాజా పరిస్థితులపై చర్చించున్నారు. కన్స్ట్రక్షన్ స్టేజ్ కోసం త్రిసభ్య కమిటీ రూపొందించిన ఎంవోను ఆమోదించనున్నారు. CAG ఆడిట్ ఆబ్జెక్షన్స్ నేపథ్యంలో 41.15 మీటర్ల నీటి నిల్వకు సంబంధించి మార్పులు చేర్పులు చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు. ఇక పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ హెడ్‌క్వార్టర్స్‌ను రాజమండ్రి (బొమ్మూరు)కు షిఫ్ట్ చేసే అంశంపై కూడా డిస్కస్ చేసి నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే CE (P&D) ఆఫీసు రాజమండ్రి నుంచి పనిచేస్తుండగా.. ఆ కార్యాలయాన్ని భవిష్యత్తులో అమరావతికి తరలించే అవకాశం ఉంది. కన్స్ట్రక్షన్ దశలో 27 పోస్టులు (18 రెగ్యులర్, 9 అవుట్‌సోర్సింగ్) నియామకాలకు ఆమోదం తెలుపనున్నారు. 2023–24, 2024–25 ప్రాజెక్టు కోసం చేసిన ఖర్చులపై చర్చించనున్నారు. అదేవిధంగా తెలంగాణతో ఇంటర్‌స్టేట్ ఇష్యూస్, సబ్‌మర్జెన్స్, డ్రైనేజ్ కంజెస్టన్, భద్రాచలం–మణుగూరు ప్రొటెక్షన్, మొత్తం 6 స్ట్రీమ్స్ స్టడీస్‌పై ఈ సమావేశంలో డిస్కస్ చేయనున్నారు.

# శబరిమల అయ్యప్ప దర్శనం..
## నవంబర్ 1 నుంచి ఆన్‌లైన్ బుకింగ్ ప్రారంభం

**న్యూస్ డెస్క్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** శబరిమల అయ్యప్పస్వామి దర్శనాలకు చెందిన ఆన్‌లైన్ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభంకానున్నది. ఈ ఏడాది కూడా భారీ సంఖ్యలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం రానున్నారు. మండల పూజ సీజన్ నవంబర్ 16వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది. డిసెంబర్ 27వ తేదీన ఆ సీజన్ ముగియనున్నది. అయితే దీని కోసం ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అయ్యప్ప స్వామి దర్శనం కోసం వర్చువల్ క్యూ బుకింగ్ నవంబర్ ఒకటో తేదీన ప్రారంభించనున్నట్లు బోర్డు చెప్పింది. ప్రతి రోజు 70 వేల మంది భక్తులకు క్యూలైన్ టికెట్లను అమ్మనున్నారు. ఇక స్పాట్ బుకింగ్ కోసం 20 వేల టికెట్లను కేటాయించారు.

మండల సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బోర్డు సమీక్షా సమావేశం నిర్వహించింది. పంబ వద్ద భారీ పందిరిని నిర్మించనున్నారు. ఒకేసారి పది వేల మంది భక్తులు సేద తీరే తరహాలో ఆ పందిరి నిర్మాణం ఉంటుంది. భక్తుల తాకిడిని తట్టుకునేందుకు సుమారు 50 లక్షల అరవణం ప్రసాదం బాటిళ్లు కూడా సిద్ధం చేస్తున్నారు. రెండు నెలల పూజల కోసం నవంబర్ 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు శబరిమల ఆలయాన్ని తెరవనున్నారు. డిసెంబర్ 27వ తేదీన మూసివేసి మళ్లీ డిసెంబర్ 30వ తేదీన మకర పూజల కోసం ఆలయాన్ని ఓపెన్ చేస్తారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 14వ తేదీ వరకు మకర మహోత్సవం ఉంటుంది. జనవరి 20వ తేదీన ఆ పూజలను ముగిస్తారు.

# బతికున్న భర్తకు ఫేక్ డెత్ సర్టిఫికెట్..
## ఎల్ఐసి నుంచి రూ. 10 లక్షల కొట్టేసిన దంపతులు..!

మొదటి పేజీ తరువాయి

ఈ అక్రమ లావాదేవీల వెనుక మరికొంత మంది నిందితులు, ముఖ్యంగా నకిలీ పత్రాలు సృష్టించడంలో కీలకపాత్ర పోషించిన రాయల దుర్గా రావుతో పాటు ఇతర వ్యక్తులు ఉన్నట్లు ఏఎస్పీ గుర్తించారు. వారి కోసం పోలీస్ బృందాలుగా విడిపోయి గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రజలను హెచ్చరించారు. చాలా మంది వ్యక్తులు ఇలా నకిలీ పత్రాలు సృష్టించి బీమా సంస్థలు లేదా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుదామని చూసి, చివరికి చట్టానికి దొరుకుతున్నారని తెలిపారు. ఇలాంటి మోసపూరిత చర్యల కారణంగా డబ్బులు సంపాదించడం అటుంచి, చివరకు వారి జీవితాలనే నాశనం చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రజలు ఇటువంటి అక్రమాలకు పాల్పడకుండా, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కేసు దర్యాప్తులో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని ఏ విధంగా సృష్టించారు? ఎల్ఐసీ అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.

# మున్నేరు బాధితుల కంటే పార్టీ భవనాలకే ప్రాధాన్యమా?

▶▶ మున్నేరు వరద ప్రభావితుల గోడును వినండి

▶▶ తుఫాన్‌తో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోండి

▶▶ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం టౌన్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** మున్నేరు తీరాన నివసించే పేద ప్రజల గుడిసెలు వరద నీటిలో మునుగుతుంటే, వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా, అధికార పార్టీ మంత్రులు మాత్రం తమ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూములను ఆగమేఘాలమీద కేటాయించుకోవడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. గురువారం నాడు ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా, మీ పార్టీ కార్యాలయాలకు ఇండ్ల స్థలాలు కాదు... ముందుగా మున్నేరు నిర్వాసితులకు స్థలాలు ఇవ్వండి" అంటూ ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మున్నేరు వరదలతో ప్రజలు ప్రతి ఏటా తమ ఆస్తులను కోల్పోతున్నా, ప్రభుత్వాలు వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మంత్రులు తమ పార్టీ కార్యాలయాల కోసం ప్రభుత్వ భూములు తీసుకుంటున్నారని, కానీ ఈ నిర్వాసిత ప్రజలకు ఒక్క ఇల్లు స్థలం కూడా ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**రిటైనింగ్ వాల్ పనుల జాప్యంపై ప్రశ్న**

మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వం మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పేరుతో రూ. 150 కోట్ల ప్రాజెక్టును ప్రారంభించినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదని బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 650 కోట్ల నుండి రూ. 1200 కోట్లకు పెంచడాన్ని ఆయన ప్రశ్నించారు. కేవలం వ్యయాన్ని పెంచుకోవడమే తప్ప, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన విమర్శించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం పేదలను వారి స్థలాల నుండి తరిమివేసి, నేటివరకు వారికి పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వ దుర్వ్యవస్థకు నిదర్శనమని కోటేశ్వరరావు పేర్కొన్నారు.

ప్రభుత్వం తక్షణమే వరదలతో ఆస్తులు కోల్పోయిన ప్రజలకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వందలాది కుటుంబాలు ముంపు ప్రాంతంలో భీతితో జీవనం సాగిస్తున్నారని, వారి కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ప్రజల తీర్పు తప్పదని ఆయన హెచ్చరించారు.

**రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలి**

మున్నేరు బాధితుల సమస్యలతో పాటు, ఇటీవల సంభవించిన ముంథా తుఫాన్ (తుఫాను) వల్ల జిల్లాలో దాదాపు 60 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం ప్రకటించి, పంట రుణాలను మాఫీ చేయాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రైతుల నష్టం కేవలం ఆర్థికంగానే కాకుండా, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే స్థాయిలో ఉందని, వారిని ఆదుకోవడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంలో, పునరావాస కేంద్రాల ఏర్పాటు, ఆహారం, వైద్య సేవల విషయంలో అధికారులు సమర్థవంతంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. అయితే, ప్రభుత్వ స్థాయిలో స్పష్టమైన నిర్ణయాలు లేకపోవడం వల్లనే బాధితుల భవిష్యత్తు ఇంకా అంధకారంలో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో బిజెపి నాయకులు అల్లిక అంజయ్య, దారా మల్లేశ్వరి, వీరవెల్లి రాజేష్, జ్వాల నరసింహారావు, కొణతం లక్ష్మీనారాయణ, ఆర్ వి ఎస్ యాదవ్, రుద్ర గాని మాధవ్, రీగన్ ప్రతాప్, దాసు, వల్లెపు రాము,వేముల వెంకటేష్ , శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు.





# ప్రగతినగర్ లో ఎంపీ వద్దిరాజు విస్తృత ప్రచారం



**హైదరాబాద్ బ్యూరో, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** పార్టీ అభ్యర్థి సునీత విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర యూసఫ్ గూడ డివిజన్ లో విస్తృత ప్రచారం చేశారు.డ ప్రగతినగర్ లోని సాయిరాం మనోహర్ అపార్టుమెంటులో గురువారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర ప్రతి అంతస్తు ఎక్కి"డోర్ టూ డోర్"వెళ్లి కరపత్రాలు పంచుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి సానుకూల స్పందన వ్యక్తమయింది, ఎంపీ రవిచంద్ర ను అపార్టుమెంట్ వాసులు శాలువాలతో సత్కరించారు.ప్రచారంలో ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆశీస్ కుమార్ యాదవ్, వాసాల వెంకటేష్, పవన్ రెడ్డిలతో పాటు వివిధ పోలింగ్ స్టేషన్ల ఇంఛార్జీలు పాల్గొన్నారు.





# అమెరికా నృత్య ప్రదర్శనలో అద్భుత ప్రతిభ చాటిన 'సర్వజ్ఞ' విద్యార్థిని






**(వనం నాగయ్య, కెరటం న్యూస్)** ఖమ్మం పట్టణం వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని జి. మాన్వి, అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం, ఆస్టిన్ నగరంలో అక్టోబర్ 26వ తేదీ నుండి నవంబరు 1వ తేదీ వరకు జరుగుచున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా తన అద్భుత ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. నగరంలోని ప్రముఖ వైద్యశాల మమత మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వరరావు, శ్రీమతి అనితా రావు దంపతుల కుమార్తె అయిన మాన్వి, కూచిపూడి నృత్యంలోని మెళకువలను, భావ వ్యక్తీకరణను పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భారతీయ సంస్కృతి, కళలకు అద్దం పట్టేలా మాన్వి చేసిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళను అభ్యసించడంలోనే కాక, వేదికపై ప్రదర్శించడం లోనూ ఆమె చూపిన నైపుణ్యం, అంకితభావం ఎంతో గొప్పదని, ఆమె నాట్యానికి అక్కడ ఉన్న ప్రముఖులు, కళాభిమానులు నీరాజనాలు పలికారు. సర్వజ్ఞ పాఠశాల విద్యార్థిని అయిన మాన్వి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాన్వి ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. "మన సర్వజ్ఞ విద్యార్థిని మాన్వి విదేశీ గడ్డపై భారతీయ కళా రూపాన్ని ఇంత గొప్పగా ప్రదర్శించడం మనందరికీ గర్వకారణం. ఇది కేవలం ఆమె ప్రతిభకే కాక, సర్వజ్ఞ పాఠశాల విలువలకు, విద్యార్థులకు అందించే ప్రోత్సాహానికి నిదర్శనం. యువతకు, తోటి విద్యార్థులకు మాన్వి స్ఫూర్తిగా నిలుస్తుంది అని నాగేంద్ర కుమార్ గారు అన్నారు. ఆమెకు పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అద్భుత ప్రదర్శనలతో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు.

# తుపాను వల్ల సర్వం కోల్పోయి రోడ్డునపడ్డ రైతులు

● వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

● రఘునాథపాలెం మండలం లో నష్టపోయిన పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకత్వం





**రఘునాథపాలెం, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** మెంథా తుఫాను వల్ల నష్ట పోయిన మిర్చి, వరి, పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం నాడు రఘునాథపాలెం మండల పరిధిలోని నష్టపోయిన పంటలను సీపీఐ ఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ తుపాను కారణంగా జిల్లా లో మిర్చి, వరి, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని, తక్షణమే నష్టపోయిన పంటను అధికార యంత్రాంగం అంచనా వేసి పరిహారం చెల్లించాలని అన్నారు. ఒక రఘునాథపాలెం మండలంలోని 34 వేల ఎకరాలు సాగులో ఉండగా 22,500 ఎకరాలు పత్తి పంట వేశారని, మరో 4700 ఎకరాల్లో వరి మరో 4500 ఎకరాల్లో మిర్చి పంటలను వేసారని వారు తెలిపారు. రఘునాథపాలెం మండలంలో గత సంవత్సరం 12000 ఎకరాలు మిర్చి పంట సాగు చేస్తే వరుసగా నష్టాలు పాలైన రైతులు, పంట మార్పిడి చేసి ఈసారి పత్తి పంటను పెద్ద ఎత్తున సాగు చేశారని వారు గుర్తు చేశారు. అయినప్పటికీ పత్తి పంట ఎర్రబారిపోయి అలాగే అకాల వర్షాల వల్ల పత్తి కాయలు నల్లగా మారి కుళ్లిపోయి తీవ్ర నష్టాన్ని రైతుల చవిచూడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు జాన్ వెస్లీ తో వరి భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో నేలకొరిగిందన్నారు. తెంపడానికి సిద్ధంగా ఉన్న పత్తి, ఇప్పటికే తెంపిన పత్తి వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో బరువు తగ్గి, రంగు మారడంతో సరైన ధర రాకపోవచ్చునని రైతులు వాపోయారు. అకాల వర్షాల వల్ల తుపాను వల్ల సర్వం కోల్పోయి రోడ్డునపడ్డ పడ్డామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీ రామ్ నాయక్, స్కైలాబ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, షేక్ మీరా సాహెబ్, మెరుగు రమణ జిల్లా నాయకులు కుటుంబరావు, వర్మ డివిజన్ నాయకులు నాగరాజు, మండల నాయకులు ఇమామ్, నరేష్, షరీఫ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థినీ గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం



**కూకట్ పల్లి , 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** వెంగళరావు నగర్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబు చౌదరి. వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ ఈడుపుగంటి సుబ్బారావు. టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, హనుమంతరావు. మల్లేష్ యాదవ్. రత్నాకర్. సురేష్. తదితరులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మధుర నగర్ కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు.

# గోవిందమ్మకు సేవా రత్న పురస్కారం

**ఖమ్మం టౌన్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం కు చెందిన గన్నోజు గోవిందమ్మ సేవ రత్న అవార్డును చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారాన్ని అందజేశారు హైదరాబాద్ త్యాగరాజ గానసభలో అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి ఆ సంస్థ అధ్యక్షులు రవికుమార్ విశిష్ట అతిథి బింగి నరేందర్ గౌడ్ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు.



# కస్తాల సత్య నారాయణ కు మాతృ వియోగం



**ఖమ్మం టౌన్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ మరియు గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాతృమూర్తి స్వాతంత్ర సమరయోధురాలు కస్తాల రామ తులిశమ్మ (95) ఈరోజు వారి స్వగ్రామం కొండకోడిమ గ్రామంలో తుది శ్వాస విడిచారు. రామ తులిశమ్మ తన జీవితకాలంలో ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ, వారి గ్రామంలో పేద విద్యార్థుల చదువులకు ఎంతో సహాయం చేసేవారు. వీరి మృతి పట్ల గ్రామ ప్రజలు, ఉద్యోగ యూనియన్ నాయకులు శ్రద్ధాంజలి ఘటిస్తూ, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దహన సంస్కారాలు నేడు ఉదయం 10:30 గంటలకు వారి స్వగ్రామం వైరా మండలం, కొండకోడిమ గ్రామంలో నిర్వహిస్తారు.

# మున్నేరు కాంక్రీట్ వాల్ ఎత్తును పెంచాలి

**రెండు గోడల మధ్య నిడివి పెంచాలి**

**నత్త నడకన నడుస్తున్న పనులు వెంటనే పూర్తి చేయాలి**

**మంత్రులు ముంపు ప్రాంతాల్లో పర్యటించాలి**

**నష్టం జరిగిన కుటుంబాలకు పరిహారం చెల్లించాలి**

**సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు**

**మున్నేరు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన పార్టీ ప్రతినిధి బృందం**



**ఖమ్మం త్రీ టౌన్, 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం మున్నేరు ప్రాంతం లో ప్రభుత్వం నిర్మిస్తున్న కరకట్ట ఎత్తు ను మరింత పెంచి ప్రజలను వరద ముప్పు నుంచి కాపాడాలని సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్రావు డిమాండ్ చేశారు. పార్టీ త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యం లో గురు వారం పార్టీ ప్రతినిధి బృందం నగరంలో మున్నేరు ముంపుకు గురి అయిన మోతే నగర్, గణేష్ నగర్, సారథి నగర్, బొక్కలగడ్డ వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్ ,గణేష్ నగర్ ప్రాంతాలను సిపిఎం బృందం సందర్శించింది ప్రాంతాల్లో పర్యటించి వరద ను పరిశీలించి స్థానికుల తో మాట్లాడారు. అనంతరం నున్నా మట్లాడుతూ మున్నేరు కరకట్ట నిర్మాణం లోపభూయిష్టంగా గా జరుగుతుందని ఆరోపించారు. నిర్మాణాన్ని కూడా ఏటిలో కి తీసుకువచ్చి నిర్మిస్తున్నారని, దీనివల్ల భవిష్యత్ లో ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కాంక్రీట్ వాల్ ఎత్తు పెంచే పనులు సంవత్సరాలు గా కొనసాగుతు న్నాయన్నారు. దీనికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. వాల్ ను మున్నేరు చుట్టూ నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్మాణం సందర్భంగా ఇళ్ళు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం అందజేయాలని, మంత్రులు మంపు ప్రాంతాలను సందర్శించి శాస్త్రీయ పద్ధతిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని, రెండు గోడల మధ్య నిడివి(లెన్త్) పెంచాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల ముంపుకు గురైన వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సందర్శించిన వారిలో సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, 31,35 వ డివిజన్ లకార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు యర్రా రంజిత్ ఎస్ కే సైదులు, శీలం వీరబాబు, త్రీ టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే బాబు, సారంగి పాపారావు, పద్మనాభల సుధాకర్, ఎస్ కే అమీనా ,ఎస్కే ఖాసీం, తమ్మినేని రంగారావు, మద్దెల పుల్లారావు, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు





## మరో స్టార్ హీరో సినిమాలో చాన్స్ అందుకున్న

# మీనాక్షీ చౌదరి



**మూవీ న్యూస్ , 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** 'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి చిత్రాలతో ఒక్కసారిగా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి. దీంతో ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు అందుకుంటూ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా దూసుకుపోతుంది. ప్రస్తుతం మీనాక్షి చేతిలో.. అనగనగా ఒకరాజు, NC-24 వంటి చిత్రాలు ఉన్నాయి. అలాగే రీసెంట్‌గా ఈ అమ్మడు బాలీవుడ్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట వినిపిస్తుంది. రీసెంట్‌గా ఈ బ్యూటీ తమిళ స్టార్ హీరో సినిమాలో చాన్స్ అందుకున్నట్లు తమిళ ఇండస్ట్రీ నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.స్టార్ హీరో చియాన్ విక్రమ్ ప్రజెంట్ తన 63వ చిత్రంతో బిజీగా ఉన్నాడు. 'Chiyaan 63' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని 'మండేలా' అండ్ 'మావీరన్' ఫేమ్ మడోన్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ప్రారంభ దశలో ఉన్న ఈ చిత్రాన్ని శాంతి టాకీస్ బ్యానర్‌పై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇందులో హీరోయిన్‌గా మీనాక్షీ చౌదరిని ఫిక్స్ చేసే పనిలో ఉన్నారట మేకర్స్. ఇప్పటికే చర్చలు జరపగా ఆల్మోస్ట్ కన్ఫర్మ్ అయినట్లు టాక్. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా.. సత్యరాజ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న ఈ మూవీకి అమృత్‌రామ్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# లోకేష్ కనగరాజ్ భారీ ప్లాన్.. ప్రభాస్-పవన్ తో మూవీ ?



**మూవీ న్యూస్ , 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** దర్శకుడు లోకేష్ కనగరాజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన సినిమా వచ్చిందంటే బాక్సాఫీసు బద్దలు కావాల్సిందే. మా నగరం, ఖైతి, మాస్టర్, విక్రమ్, లియో లాంటి ఎన్నో బంపర్ హిట్ సినిమాలు తీశాడు లోకేష్ కనగరాజ్. ఇక ఇటీవల కూలీతో మెరిసి దుమ్ము లేపాడు. అయితే అలాంటి లోకేష్ కనగరాజ్ అదిరిపోయే ప్రాజెక్టుతో ముందుకు వస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆయన నేరుగా తెలుగులో సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారట. దాని కోసం ప్రత్యేకంగా ఒక కథ రాసుకున్నట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో వార్తలు వస్తున్నాయి.

పవన్ కళ్యాణ్ అలాగే ప్రభాస్ ఇద్దరినీ కలిపి ఓ సినిమా చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట. మొదటగా ఈ సినిమా కథను రజనీకాంత్ తో పాటు కమల్ హాసన్ ను పెట్టి తీయాలని ప్లాన్ చేసుకున్నారట. కానీ అది వర్కౌట్ కాకపోవడంతో తెలుగు హీరోలు పవన్ కళ్యాణ్ , ప్రభాస్ లతో చేసేందుకు లోకేష్ కనగరాజ్ సన్నాహాలు మొదలుపెట్టినట్లు వార్తలు వస్తున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ లో ఈ సినిమా చేసేందుకు లోకేష్ స్కెచ్ వేశారట. దీనికి పవన్ కళ్యాణ్ తో పాటు ప్రభాస్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. నిజంగానే ఈ ప్రాజెక్టు ఓకే అయితే ఇండస్ట్రీని లోకేష్ దున్నేస్తాడని అంటున్నారు.

# ఐపీఎల్‌లో చీఫ్ కోచ్‌గా మారబోతున్న యువరాజ్ సింగ్ .. ఏ జట్టుకో తెలుసా!



**స్పోర్ట్స్ న్యూస్ , 30 అక్టోబర్ (కెరటం న్యూస్):** టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ కొత్త పాత్రలోకి ప్రవేశించడానికి సిద్ధమౌతున్నట్లు సమాచారం. ఆయన ఐపీఎల్‌లో ఒక జట్టుకు చీఫ్ కోచ్‌గా మారనున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) జట్టుకు ప్రధాన కోచ్‌గా ఆయనను నియమించడానికి యూవీతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జట్టు యజమాని సంజీవ్ గోయెంకా తన జట్టుకు భారతీయుడిని ప్రధాన కోచ్‌గా నియమించాలనుకుంటున్నట్లు పలు నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఎల్ఎస్‌జి టీంకు ప్రధాన కోచ్‌గా ఆస్ట్రేలియా మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ ఉన్నారు.

యూవీతో ఎల్ఎస్‌జి చర్చలు..

పలు నివేదికల ప్రకారం.. యువరాజ్ సింగ్ – ఎల్ఎస్‌జి మధ్య చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ఈ ఒప్పందం ఖరారైతే ఇది ఐపీఎల్ చరిత్రలో ఒక ప్రధాన కోచింగ్ చర్య మారుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువరాజ్ ఒక ప్రొఫెషనల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా పని చేయకపోయినా, ఆయన అబుదాబి టీ10 లీగ్‌లో మెంటర్‌గా పనిచేశాడు. అలాగే ఆయన చాలా కాలంగా శుభ్‌మాన్ గిల్, అభిషేక్ శర్మ, ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ వంటి యువ ప్రతిభావంతులకు శిక్షణ ఇస్తున్నాడు.

ఇక్కడ విశేషం ఏమిటంటే యువరాజ్ సింగ్ పేరు ఐపీఎల్ జట్టుతో ముడిపడి ఉండటం ఇదే మొదటిసారి కాదు. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ (జిటి)తో ఆశిష్ నెహ్రా విడిపోతే, ఆయన స్థానంలో యువరాజ్ సింగ్ తాత్కాలిక బాధ్యతలు తీసుకున్నట్లు పలు నివేదికలు వచ్చాయి. అదేవిధంగా ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి) కూడా యువరాజ్ సింగ్‌ను రికీ పాంటింగ్ స్థానంలో కోచ్‌గా నియమించాలని చర్చించింది, కానీ చివరికి హేమాంగ్ వదానిని చీఫ్ కోచ్‌గా నియమించారు. 2022లో ఐపీఎల్ లోకి అడుగుపెట్టిన ఎల్ఎస్‌జి, మొదటి రెండు సీజన్లలో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది కానీ ఆ తర్వాత రెండుసార్లు ఏడో స్థానంలో నిలిచింది. దీని ఫలితంగా జట్టులో అనేక మార్పులు వచ్చాయి.